www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 20, జనవరి 2024 పేజీలు: 04



# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాలికల ఆశ్రమ పాఠశాలలో మెగా హెల్త్ క్యాంప్

- ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, దుప్పట్లు పంపిణీ
- యువతకు 10 వాలీబాల్ కిట్లు అందజేత
- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క
- సహకరించిన వైద్య బృందాలకు ధన్యవాదాలు తెలిపిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**మహబూబాద్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/సైదులు)-జనవరి 19:**

'వైద్యో నారాయణ హరి' వైద్యుడు మనకి కనిపించే నిజమైన దేవుడని మంత్రి సీతక్క అన్నారు. మహబూబాబాద్ జిల్లా గంగారం ఏజెన్సీ మండలంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరానికి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల్లో పోలీసులు వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని, వాతావరణ మార్పుల వల్ల ప్రజలకు కొత్త రోగాలు వస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రులు జన్మనిస్తే డాక్టర్లు మనకు పునర్జన్మనిస్తారని, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు భరోసాగా ఉంటామన్నారు. పోలీసులు అంటే ప్రజలకు సేవ చేయాలని, శాంతిభద్రతలను కాపాడాలన్నారు.వరదల సమయంలో పోలీసుల సేవలు ఎంతో అభినందనీయం అని అన్నారు. ప్రజలకు తమేపుడు రుణపడి ఉంటామన్నారు. జిల్లాలోని మారుమూల మావోయిస్టు ప్రభావిత ప్రాంతం అయినా గూడూరు సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో గంగారం గ్రామంలో బాలికల ఆశ్రమ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరానికి చుట్టుపక్క గ్రామాల నుంచి ప్రజలు సుమారు 1500 మంది ఈ వైద్య శిబిరానికి హాజరయ్యారు. అన్ని విభాగాలలో నిపుణులైన వైద్యుల బృందం సహాయంతో మిగతా 2లో..









2 లో..

## తొర్రూరు సిఐగా టి.గణేష్ బాధ్యతలు స్వీకరణ

# టమాట వింటారా...?



**పెద్ద వంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/సైదులు)-జనవరి 19:**

హలో నేనండి మీ టమాటను.. మీ అందరికీ తెలిసే ఉంటాను. ఆరు నెలల కిందటి కిలోకు రూ.100 ధర పలుకుతున్నప్పుడు.. ఎక్కడ తక్కువకు దొరుకుతుందా? అని వెతికి మరీ కొన్నారు. రెండు నెలల కిందటి వరకు కిలోకు రూ.40-60 పలికాను. రైత న్నలు నన్ను ఇష్టంతో పండించడంతో ఉత్పత్తి పెరిగింది. మిగతా 2లో..



# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాలికల ఆశ్రమ పాఠశాలలో మెగా హెల్త్ క్యాంప్









(మొదటిపేజీ తరువాయి..)

వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా వృద్ధులకు దుప్పట్లు, యువతకు వాలీబాల్ కిట్లు, గ్రామస్థులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చదువును ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని చదువు ద్వారా మాత్రమే ఒక సాధారణ వ్యక్తి ఉన్నత స్థానానికి చేరుతారని తెలిపారు. ప్రజల సమస్యలు, అవసరాల కోసం, భద్రత కోసం జిల్లా పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకే పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని తెలియజేసారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ప్రజా శ్రేయస్సును ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మారుమూల గ్రామాల్లో అభివృద్ధికి చాలా దూరంగా బ్రతుకుతున్న వారిని అభివృద్ధి మార్గం వైపు పయనించేలా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు తమ గ్రామంలో కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరడమైనది. ఏదైనా సమస్య ఉంటే పోలీసులను సంప్రదించాలని, పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి ప్రజలు తమ ప్రశాంతమైన జీవితాన్ని శాంతియుత వాతావరణంలో గడిపేలాగా చూడడమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని అన్నారు. చదువు, క్రీడల్లో ప్రతిభ కలిగిన యువకులను ప్రోత్సహించడానికి, పోలీస్ శాఖ అలాగే ప్రభుత్వం తోడుగా ఉంటుందని వారు పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇదేవిధంగా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. గ్రామాల్లోని యువత బాగా చదువుకొని మంచి ఉద్యోగాల్లో చేరి, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని, తమ గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. మెగా వైద్య శిబిరం లో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు భోజన సౌకర్యం కల్పించడం జరిగింది. వైద్య సేవలు అందించడానికి వచ్చిన డాక్టర్ల బృందానికి మంత్రి సీతక్క చేతుల మీదుగా శాలువా కప్పి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబురావు, రూరల్ సీఐ సరవయ్య, బయ్యారం సీఐ రవి, డోర్నకల్ సీఐ రాజేష్, ఎస్.బి సీఐ చంద్రమౌళి, ఎస్.ఐలు,ఇండ

## తొర్రూరు సిఐగా టి.గణేష్ బాధ్యతలు స్వీకరణ

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 19:**

తొర్రూరు నూతన సిఐగా టి.గణేష్ నియమితులయ్యారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐగా ఆయన బాధ్యతలు చేపట్టారు. 2009 బ్యాచ్ కు చెందిన గణేష్ గతంలో ఇంటెలిజెన్స్, మట్టేవాడ, ఆత్మకూరు సీఐగా పని చేశారు. ఇప్పటి వరకు సిఐగా పనిచేసిన జగదీష్ ఏసీబీ దాడిలో పట్టుబడి సస్పెన్షన్‌కు గురయ్యారు. శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడతానని, తొర్రూరు పరిధిలో మాదకద్రవ్యాల నియంత్రణకు, నేరాలను అదుపులో ఉంచేందుకు కృషి చేస్తానని సిఐ గణేష్ తెలిపారు.

## వీరశైవ సమాజం చౌకి మఠం, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార ఉత్సవం

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి)-జనవరి 19:**

సదాశివపేట పట్టణంలో గల చౌకీమట్టం నందు వీరశైవ సమాజం చౌకి మఠం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం షటస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి వారి ఆశీస్సులతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సమాజం అధ్యక్షులుగా చీల మల్లన్న ప్రధాన కార్యదర్శిగా పిల్లోడి విశ్వనాథం కోశాధికారిగా పులుమామిడి వీరేశం, గౌరవ అధ్యక్షులుగా బోడగామ శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా కొవ్వూరి విజయ్ కుమార్ మరియు గంటల బసవరాజ్ మరియు గౌరవ కార్యవర్గ సభ్యుల చే పూజ గురువర్యులు ప్రమాణ స్వీకారం చేయించారు. తదుపరి శరస్థల బ్రహ్మ 108 శ్రీ శివయోగి శివచార్య మహా స్వామి వారు మాట్లాడుతూ వీరశైవ ధర్మం చాలా ప్రాచీనమైనటువంటిది అత్యంత పవిత్రమైనటువంటిది గురుపరంపరలో వీరశైవ ధర్మాన్ని మనందరం ఆచరిస్తూ ముందు తరాలకు ఈ ధర్మాన్ని ఆపాదించే బాధ్యత మనందరిపై ఉంది అని ఉపదేశం అందజేశారు. సమాజం సభ్యులందరికీ పూజ గురువర్యులు మంగళ ఆశీస్సులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద మఠం లింగానంద్ స్వామి, జంగమ మహేశ్వరులు, జిల్లా వీర శైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, ఎడ్ల బజార్ సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# టమాట వింటూరా

(మొదటిపేజీ తరువాయి..)

ఖవెక్కడ చూసినా నేనే కనిపిస్తున్నా. అరె.. ధర తగ్గిందా అని మొన్నటి వరకు నన్ను కొనుగోలు చేశారు. ఇప్పుడు కిలోకు రూ.10 నుంచి రూ.20 పలుకుతున్నా.. నా వైపు అసలు చూడటంలేదు. నా ధర తగ్గడానికి కారణాలు.. నన్ను ఎన్ని రకాలుగా ఉపయోగించుకోవచ్చు. నాలో ఎలాంటి పోషకాలు ఉంటాయో. మీకు వివరించడానికి వచ్చాను.

**ఎక్కువ దిగుబడికి కారణం..:** ధర అధికంగా ఉండటంతో.. వరికి ప్రత్యామ్నాయంగా కొందరు స్థానిక రైతన్నలు నా పంట వేశారు. ఎకరం పొలానికి వినియోగించే నీటితో నా నాలుగు ఎకరాల పంటకు విని యోగిం చవచ్చు. సాగు నీరు తక్కువ ఉన్న రైతులు నన్ను పండించేందుకు ఆసక్తి చూపించారు. వారు సాగు చేస్తున్న సమయంలో ధర కూడా అధికంగా ఉండటంతో నన్ను సాగు చేశారు. చలికాలంలో మంచు కురిసే సమయంలో ఎక్కువ కాస్తున్నా రోజుకు టన్నులకొద్దీ ఉత్పత్తి అవుతున్నాయి..

**దీర్ఘకాలం నిల్వ..:** నాతో వరుగులు పెట్టుకోవచ్చు. శుభ్రంగా కడిగి కట్ చేసి ఎండలో బాగా ఎండని వ్వాలి. ఆ తర్వాత తడితగలని కవర్లో లేదా సరైన ప్రాంతంలో ఉంచుకొని అవసరమైనప్పుడు వాడుకో వచ్చు. నిల్వ చట్నీ కూడా చేసుకోవచ్చు. నాణ్యమైనవి తీసుకొచ్చి బాగా కడగాలి. శుభ్రం చేసిన పొడి వస్త్రంతో తుడిచి వేడి నీళ్లలో ఉడికించాలి. దగ్గరకు వచ్చే వరకు ఉడికించి మెత్తగా రుబ్బాలి. పచ్చడికి కావాల్సిన దినుసులు వినియోగించి చట్నీ చేసుకోవచ్చు. దాదాపు నెల రోజుల వరకు తాజాగా ఉంటాను. వేడి అన్నంలో చట్నీతో తింటే ఆ రుచే వేరుగా ఉంటుంది.

**నాతో ప్రయోజనాలు ఎన్నో..:** నాలో కాల్షియం, పాస్పరస్, విటమిన్లు ఉంటాయి. ఎసిడిటీ దూరమవడంతోపాటు యాంటాసిడ్గా పనిచే స్తుందని వైద్యులు చెబుతున్నారు.

నాలోని 7 శాతం ఐరన్ మీకు లభిస్తుంది. నా ఎర్రటి రంగులో లైకోపిన్ మంచి యాంటీ ఆక్సిడెంట్గా పని చేసి.. క్యాన్సర్ల ముప్పు తగ్గిస్తుంది.

గుండెకు మేలు చేసే పొటాషియం, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తగ్గించే మాంగనీసు నియంత్రణలో సహాయ ఉన్నాయి.

శరీర బరువు పడతా. కడుపు నిండి నట్లు ఉండటంతో ఎక్కువ ఆహారం తీసుకోలేరు. మెనోపాజ్ దశలో రోజు రెండు గ్లాసుల నా రసాన్ని తాగితే ఎముకల అరిగి పోవు, విటమిన్ 'కె'తో ఎముకలు బలంగా మారుతాయి. మధుమేహ గ్లూకోజ్ రోగుల్లో శాతాన్ని నియంత్రించ దానికి దోహదపడతాను. నాలో కార్బొహైడ్రేట్లు తక్కువగా ఉండటంతో ఉత్తమమైన ఆహారంగా పరిగణించవచ్చు. 'ఏ' విటమిన్ ఎక్కువగా ఉండటంతో కంటి జబ్బులకు దివ్యౌషధంలా పని చేస్తా. జీర్ణశక్తి పెరుగుతుంది. విటమిన్ ఏ, సి ఉండటంతో రోగ నిరోధక శక్తితోపాటు చర్మం, కళ్ల వ్యాధులకు రక్షణగా ఉంటా.

## సంక్షేమ పథకాల అమల్లో ఇందిరమ్మ కమిటీలు కీలకపాత్ర వహించాలి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలను జనంలోకి తీసుకెళ్లి అమలు అయ్యేలా చూసే బాధ్యత ఇందిరమ్మ కమిటీలదేనని ఎమ్మెల్యే మేఘారెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం పెద్దమందడి మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 21, 22, 23 తేదీల్లో నిర్వహించే గ్రామ సభలలో అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొని అర్హులైన ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ,ప్రతి పేదవానికి, నిజమైన రైతులకు, కూలీలకు, రైతులకు సంక్షేమ పథకాలు అందేలా ప్రతి ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చూడాలని ఎమ్మెల్యే సూచించారు



# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం కాదు

- మాలలు తీరు మార్చుకొని వర్గీకరణకు సహకరించాలి
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):**

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి వ్యతిరేకం కాదని సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంగా తీర్పు చెప్పినా కూడా మాలలు కుహనా బుద్ధితో అసత్యాలు ప్రచారం చేస్తూ వర్గీకరణ ను అడ్డుకో వడానికి ప్రయత్నాలు చేయడం దుర్మార్గమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో గట్టయ్య మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వేల గొంతులు, లక్షల డబ్బుల సన్నాహ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 341 ఎస్సీ వర్గీకరణను అంగీకరించదని మాలలు అబద్ధాలు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్టికల్ 341 ప్రకారం ఏదైనా ఒక కులాన్ని ఎస్సీల జాబితాలో చేర్చాలన్న లేదా తొలగించాలన్న పార్లమెంటుకు మాత్రమే ఉందని ఎస్సీ వర్గీకరణ చేయడం అంటే ఏ కులాన్ని చేర్చడం కానీ తొలగించే చర్య కాదని జాబితాలో ఉన్న అన్ని కులాలకు రిజర్వేషన్లు పంచే చర్య అని ఇది రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 కు స్ఫూర్తిగా ఉండదని సుప్రీంకోర్టు పేర్కొన్న విషయం మాలలు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ మీద మాలలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో వేల గొంతులు, లక్షల డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గద్వాల కరుణాకర్ మాది గ మంద రాములు కొమ్ము బాలయ్య ఆనంద్ గౌరవ నరసింహ అంజి గజ్జల గోవర్ధన్ రాములు భాస్కర్ కృష్ణ మాదిగ రమేష్ మాదిగ తిరుపతి విష్ణు మాదిగ పానుగంటి తిరుపతి పానుగంటి బాలరాజు వడ్డేమాన్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# ఎలివేటెడ్ కారిడార్లో దేవాలయాలను కూలగొడితే సహించం

**త్రిబుల్ ఆర్ బాధితులకు ఒక న్యాయం, దేవాలయాలకు ఒక న్యాయమా ??**

**దశబ్దాలుగా ఉన్న దేవాలయాలను రక్షించవలసిన బాధ్యత ఎమ్మెల్యే శ్రీ గణేష్ దే .**

**టి.ఎన్ మురారి. భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సెంట్రల్ కమిటీ సభ్యుడు.**



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 19:

ఆలయాలను పరిరక్షిస్తూ అభివృద్ధి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, భాగ్యనగర్ ఉత్సవ సెంట్రల్ కమిటీ సభ్యుడు టి.ఎన్. మురారి పేర్కొన్నారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా ఆలయాలను తొలగించే ప్రక్రియ లో ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని, ఆలయాల పరిరక్షణకు ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని డిమాండ్ చేశారు. దాదాపు 50నుండి100 సంవత్సరాలు చరిత్ర గల దేవాలయాలకు ఎలాంటి అనుమతులు లేకుండా, కమిటీ సభ్యులతో మాట్లాడకుండ, కూల్చివేస్తామంటే సరికాదన్నారు. ఎలివేటెడ్ కారిడార్ పరిధిలోని దేవాలయాల కమిటీలతో చర్చించకుండా ఆలయాలు కూల్చివేస్తే సహించేది లేదని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి తాము అడ్డు కాదని ఇదే క్రమంలో ఆలయాల కమిటీల సభ్యులతో చర్చలు జరపకుండా ఒంటెద్దు పోకడలతో నిర్ణయాలు తీసుకుంటే చూస్తు ఊరుకోబోమని అన్నారు. చిన్న తోటలోని శ్రీ సంజీవిని ఆంజనేయస్వామి దేవాలయానికి 1971 లోని దేవదాయ శాఖ గుర్తించిందని, ఆలయ పరిరక్షణార్థం కోర్టులో ఉన్నప్పటికీ కొంతమంది వచ్చి ఆలయ కూల్చివేతలో నోటీసులు అందజేయడం, అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకోవడానికి తామ సిద్దమని తెలిపారు.

ఇలాంటి ఎన్నో ఆలయాలు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా కూల్చివేస్తామంటే తాము చట్ట ప్రకారం కోర్టు పరిధిలో ఉన్న ఆలయాల రక్షణకై సిద్దమని అన్నారు. సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం ఆగమశాస్త్రం నిబంధన మేరకు ఆలయాల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ దేవాలయ కమిటీ ఈవో సత్య చంద్ర రెడ్డి, సభ్యులు ప్రభు గుప్తా, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్.. క్యాలెండర్ ఆవిష్కరించిన.. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిరి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కంచర్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ హాజరై నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భవాని నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిరి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కంచర్ల మధుసూదన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కంటోన్మెంట్ గడ్డపై బిజెపి జెండా ఎగురవేస్తాం

**తన అధ్యక్ష పదవికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**

**బిజెపి 1వ వార్డు అధ్యక్షుడు జైపాల్ రాకేష్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 19:

కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాషాయం జెండా ఎగరవేయడం కోసం, బిజెపి పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేస్తామని, కంటోన్మెంట్ నియోజకవర్గం 1వ వార్డు అధ్యక్షుడు జైపాల్ రాకేష్ అన్నారు. ఆదివారం జైపాల్ రాకేష్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... 1వ వార్డు బిజెపి పార్టీ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించిన బిజెపి పార్టీ పెద్దలందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన 1వ వార్డు నుండి అధిక మెజారిటీ తీసుకురావడం కోసం, పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్ష పోటీకి మిడిదొడ్డి శ్యాంసుందర్

**-ఆదిలాబాద్ లో శంఖారావం పూరించిన శ్యాంసుందర్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సభ అధ్యక్ష ఎన్నికకు మిడిదొడ్డి శ్యాంసుందర్ శంఖారావం పూరించారు. నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన మిడిదొడ్డి శ్యాంసుందర్ 2000 సంవత్సరం నుంచి ఆర్యవైశ్య మహాసభ కార్యకలాపాల్లో కీలక భూమిక పోషిస్తూ శ్రీశైలం మల్లికార్జున నిత్య అన్నదాన సత్రం చైర్మన్ గా ప్రస్తుతం కొనసాగుతున్నారు. కాగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా పోటీ చేసేందుకు ఆయన ఆదివారం ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నికల శంఖారావం పూరించి మేనిఫెస్టో విడుదల చేశారు. తాను ఈ దఫా రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నానని తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్యులంతా తనకు మద్దతు ప్రకటించి భారీ మెజారిటీతో గెలిపిస్తే తాను మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను తప్పకుండా తీర్చిదిద్ది ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పాటుపడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయనకు అక్కడి ఆర్యవైశ్యులు ఘన స్వాగతం పలికి సంపూర్ణ మద్దతు పలికినట్లు ఆయన తెలిపారు.

## వడ్ల బస్తాల దొంగలు అరెస్ట్

**11 కేసులలో 359 వడ్ల బస్తాలు స్వాదినం , వాటి విలువ 4,00,000/-**

**8 మంది పై కేసు నమోదు.**

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 19



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదుర్ మండలం మెచిరాజూపల్లి వద్ద నెల్లికుదుర్ ఎస్.ఐ సిబ్బంది తో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా ఒక అశోక్ లేలాండ్ వెహికల్ వేగంగా అనుమాస్పద్ధంగా వెళ్తుంటే వాహనాన్ని ఆపి తనిఖీ చేసి విచారించగా 50 వడ్ల బస్తాలు ఉన్నాయి, ఇవి ఎక్కడివి అని అడగగా డ్రైవర్ పేరు హలవత్ సాగర్, కొత్తూరు జీపీ రాపర్తి మండలం అతను కేసముద్రం మార్కెట్ లో రాము మరియు నెహ్రు అనే వ్యక్తులకు అమ్ముతున్నట్లు చెప్పారు.

వారిని పూర్తిగా విచారించగా మహబూబాబాద్ జిల్లా లో మెచూరాజుపల్లి - 50,తొర్రుర్-30,పూసపల్లి -30,ఇనుగుర్తి -20 బస్తాలు మొత్తం 4 దొంగతనాలు మరియు వరంగల్ లో రాపర్తిలో 104 బస్తాలు, నెక్కొండ లో 75,పర్వతగిరి లో 30 మొత్తంగా 359 బస్తాలు కేసముద్రం లో స్వాదినం చేసుకోవడం జరిగింది.8 మంది పైన కేసు నమోదు చేయడం జరిగింది.కొన్నవారి పేర్లు బానోత్ నెహ్రు,బానోత్ రాము కేసముద్రం దొంగతనం చేసిన వారు సాగర్ %ం/శీ% భాష కొత్తూరు జీపీ, రాపర్తి, 5 గురు మైనార్లు,